ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 16.04.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ నిర్ణయాధికారంలో మహిళలకు 50 శాతం వాటా ఉండాలని, దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అద్వితీయమని, లోక్‌సభలో నారీ శక్తి వందన్ అధినియం పై జరిగిన చర్చలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నింబంధనలు పాటించాలని జడ్చర్లలో జరిగిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి కోరారు.
3. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనలు పూర్తిగా నిరాధారమైనవని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికను జారీ చేసింది.

**PM NARI SHAKTI**

దేశ నిర్ణయాధికార ప్రక్రియలో మహిళలు 50 శాతం భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశాభివృద్ధిలో నారీ శక్తి కీలక పాత్ర పోషిస్తోందని, విధాన రూపకల్పనలో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం ప్రస్తుత అవసరమని పేర్కొన్నారు. నారీ శక్తి వందన్ అధినియంకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, డెలిమిటేషన్ బిల్లు-2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లులపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఈ చారిత్రక చట్టానికి రాజకీయ రంగు పులమవద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తూ, ఇది యావత్ దేశానికి, ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుందని వివరించారు. ఈ

చట్టాన్ని వ్యతిరేకించే వారు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని మోదీ హెచ్చరించారు.

బైట్ ... నరేంద్రమోదీ

దేశ భవిష్యత్తును, దిశను నిర్దేశించడంలో ఈ బిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రధానమంత్రి ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే కేవలం మౌలిక సదుపాయాలు, రైల్వేలు, ఆర్థిక సూచీలు మాత్రమే కాదని, మహిళల సమాన భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమని మోదీ చెప్పారు. ప్రభుత్వ విధాన రూపకల్పనలో 'సబ్కా సాథ్ - సబ్కా వికాస్' స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

**NSD**

**హరీష్ రావు**

పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేశారని చెబుతున్న వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఖండించారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజాస్వామ్య పోరాటాన్ని అవమానించేలా మాట్లాడటం తగదని హరీష్ రావు హితవు పలికారు. తెలంగాణ ప్రజలకు తేజస్వీ సూర్య వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**HYD -PTC**

**పొన్నం ప్రభాకర్**

లోక్‌సభలో తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. తెలంగాణపై ఎంపీ చేసిన వ్యాఖ్యలు అజ్ఞానంతో కూడుకున్నవని, రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ఒక రాష్ట్ర అస్తిత్వాన్ని అవమానించడమేనని అన్నారు. పార్లమెంటులో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన తేజస్వీ సూర్య సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.

DESK

**గరిమ అగర్వాల్**

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెల 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.

బైట్ ... సిరిసిల్ల జిల్లా కలెక్టర్

మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు భారీగా తరలివచ్చారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**డీజీపీ శివధర్ రెడ్డి**

నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఈరోజు నిర్వహించిన “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

**Byte ... డీజీపీ శివధర్ రెడ్డి**

పిటిసి, మహబూబ్ నగర్

**భద్రాద్రి కొత్తగూడెం**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రహదారుల భద్రత వారోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ… డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యంత ముఖ్యమని, సరైన సమయంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**BJP PRESIDENT RAMCHANDER RAO**

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరాధారమైనవని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… కేరళ కంటే తెలంగాణలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇక్కడ ఎంపీ సీట్ల సంఖ్య తక్కువగా ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య ప్రాంతీయ విభేదాలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కూడా కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ వల్ల అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లు సహజంగానే పెరుగుతాయని, కేవలం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడానికే కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని విమర్శించారు.

DESK

**పెద్దపల్లి కలెక్టర్**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి కట్టుగా పని చేయాలని, ట్రాఫిక్ నియమాల పాటిస్తే ప్రమాదాల బారిన పడమని, గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం అందిస్తామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈరోజు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో

భాగంగా నిర్వహించిన సమావేశంలో  కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన కొనసాగుతుందన్నారు.  ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహ వీర్ పథకం కింద 25 వేల రూపాయలు, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షన్నర వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

పిటిసి, పెద్దపల్లి

**మెదక్ జిల్లా కలెక్టర్**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో మండల స్థాయి సమావేశ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్  ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు.

పిటిసి, మెదక్

**మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే**

మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంగన్వాడీ టీచర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్యా అభివృద్ధిలో

కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పీటీసీ, మేడ్చల్ మల్కాజిగిరి

**జనగామ జిల్లా కలెక్టర్**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు  సమర్థంగా అమలు చేసేందుకు మండల స్థాయిలో  ప్రత్యేక వేదికలో సభను నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈరోజు రఘునాథపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. ఈ నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

పిటిసి, జనగామ

**HEATWAVE:**

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండటంతో వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, నిజామాబాద్‌తో పాటు ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలకు రాబోయే రెండు రోజుల పాటు 'ఆరెంజ్ అలర్ట్' ప్రకటించింది. రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 1 నుండి 2 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీనివల్ల పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 41°C నుండి 44°C వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

**DESK**

**తీన్మార్ మల్లన్న**

యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు పూర్తి సమాచారం ఇవ్వలేదని, పెన్షన్ల సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అక్రమ ఇళ్ల కేటాయింపులపై ప్రశ్నిస్తూ పరిపాలనా జవాబుదారీతనం ఉండాలన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేస్తే అభివృద్ధి పనుల కోసం 20 లక్షల రూపాయలు ఇస్తానని మల్లన్న ప్రకటించారు. అంతే కాకుండా ప్రైవేట్ విద్యా సంస్థలన్నీ రాజకీయ నాయకులే నియంత్రిస్తున్నారని ఆరోపిస్తూ విద్యా వ్యాపారం కాదని ఆయన చెప్పారు.

పిటిసి, యాదాద్రి భువనగిరి

**CRICKET CUP:**

వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. చంద్రశేఖరరావు జన్మదినం  సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ విజేతలకు చెక్‌లు, ట్రోఫీలను హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో అందజేశారు.

DESK



**<u>MALLANA;</u>** Teenmar Mallanna expressed dissatisfaction with officials during the Motakondur Mandal general body meeting in Yadadri Bhuvanagiri district over incomplete information, pension related issues. He questioned the irregular allotment of houses and emphasized on administrative accountability. While

promising funds for village development, he offered 20 lakh rupees to government schools that doubled their student strength. Additionally, he criticized the commercialization of education, alleging that politicians control most private educational institutions. PTC/YB 7

**MEDCAL:** Malkajgiri MLA Marri Rajasekhar Reddy, along with CDPO Swathi, distributed smartphones to Anganwadi teachers at his camp office in Medchal-Malkajgiri district. During the event, the MLA praised their vital role in the nutrition, health, and educational development of children in both rural and urban areas. He emphasized that providing modern technology would enable them to deliver services more efficiently. Furthermore, he assured the teachers of his commitment to resolving any professional issues brought to his attention. A large number of Anganwadi teachers from the constituency attended the distribution program, marking a step toward digital empowerment. PTC/MM 9

**PEDDAPALLI:** Peddapalli District Collector Koya Sri Harsha emphasized collective efforts to control road accidents through traffic rule adherence and announced incentives for assistance during the golden hour. Speaking at the Praja Palana meeting on today, he highlighted government welfare schemes including free bus travel for women, new ration cards, and subsidized gas cylinders. To improve emergency response, he stated that individuals shifting accident victims to hospitals within the golden hour would receive 25,000 rupees under the Raha Veer scheme. Furthermore, victims are now eligible for free treatment up to 1.5 lakh rupees at nearby private hospitals. PTC/PP 8

**CRICKET CUP:** BRS Working President KTR presented trophies to KCR Cricket Cup winners in Hyderabad, pledging full support for Telangana athletes' international success. He emphasized the need for a comprehensive sports policy and announced plans to organize state-wide cricket tournaments next year to encourage local talent and prioritize sports development. DESK 5



**PRAJA PALANA:** District Collector Pratima Singh attended the mandal-level meeting in Kulcharam, Medak district, initiating the program with the state anthem. She emphasized that the primary goal of the Praja Palana program is to

ensure government schemes reach every eligible beneficiary. Ordering officials to resolve local grievances regarding drinking water and infrastructure promptly, she urged them to work with coordination. Additionally, she encouraged oil palm cultivation for higher farmer income, directing officials to educate at least ten farmers per village. She concluded by highlighting the vital role of local representatives in ensuring transparent governance and effective scheme implementation. PTC/MDK 10

**JANGAON:** Jangaon District Collector Sandeep Kumar Jha attended the Mandal Sabha at the Raghunathpally Mandal Parishad office to ensure the effective implementation of government welfare schemes. During the meeting, officials from various departments provided detailed explanations regarding the ongoing developmental programs and their progress. Several beneficiaries expressed their satisfaction with the support received and extended their gratitude to the state government. Highlighting the importance of grassroots administration, the Collector noted that these forums serve as vital platforms for public welfare. Key officials, including Library Corporation Chairman Marujodu Rambabu and Housing PD Mathru Nayak, were also present at the event. PTC/JGN 10

**ARRIVE ALIVE:** District Collector Ankit inspected a free eye screening camp for drivers at Kothagudem Government General Hospital, held under the "Arrive Alive" road safety week initiative. Part of a 99-day action plan, the program emphasizes driver health to prevent accidents. The Collector stressed the necessity of periodic eye check-ups for motorists and urged strict adherence to traffic regulations, highlighting that such precautions are essential for significantly reducing road mishaps and ensuring public safety.PTC/BKGM 7



**RAMCHANDER RAO:** Telangana BJP President Ramchander Rao criticized CM Revanth Reddy and the Congress party regarding the delimitation issue, dismissing their arguments as baseless. He pointed out that despite having a higher population than Kerala, Telangana has fewer MP seats and urged the CM to demand a seat reduction in Kerala first. Rao accused Congress of creating regional divides between North and South India, asserting that seats are not decreasing now but had already diminished under previous regimes. He further

criticized the party's stance on women's reservations and mocked the growing national ambitions of Revanth Reddy compared to Rahul Gandhi. He concluded that the upcoming delimitation will naturally increase seats across all states and condemned the Congress for spreading misinformation to incite regional friction. DESK 12

**PM-NARI SHAKTI:**Prime Minister Narendra Modi has emphasised that fifty per cent of the country's population should be made a part of decision-making process. He said, Nari Shakti is playing an instrumental role in the development of the country, and giving them due representation in the policy-making is the need of the hour. Mr Modi made the remarks in the Lok Sabha today during the discussion on the three key bills related to the Constitutional Amendments to the Nari Shakti Vandan Adhiniyam. The bills are Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, and the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026. The Prime Minister appealed to the opposition parties not to give this historic legislation a political colour, as it will be beneficial for all and for the democracy of the country. He said, those who will oppose this legislation now will face the consequences in the future. (S/B PM) Modi said, this will play a crucial role in shaping the direction and future of the country. He stressed that a developed India is not limited only to infrastructure, railways, or economic indicators, but also requires the equal participation of women. He said, the government wants the spirit of 'Sabka Saath, Sabka Vikas' in policymaking. NSD 16



**PONNAM:** Minister Ponnam Prabhakar strongly countered BJP MP Tejasvi Surya's remarks in the Lok Sabha, where the MP allegedly made inappropriate comments on Telangana. Labeling the comments as ignorant and an insult to the state's constitutional creation, the Minister demanded the immediate cancellation of Surya's membership and the removal of his remarks from parliamentary records.DESK 5

**HEATWAVE:** Telangana is experiencing a severe heatwave as temperatures soar across several districts. The Meteorological Department has issued orange alerts for the next two days in Hyderabad, Medchal-Malkajgiri, Nizamabad, and the

combined districts of Adilabad, Khammam, and Mahabubnagar. Maximum temperatures are expected to rise by one to two degrees over the coming three days, potentially reaching between 41°C and 44°C in the alerted areas. Furthermore, heatwave conditions are predicted for districts including Nagarkurnool, Wanaparthy, Narayanpet, and Jogulamba Gadwal starting today. Officials have cautioned the public about these intensifying conditions as the mercury continues its steady climb across the state. DESK 10

**MAHABUBNAGAR:** State DGP Shivadhar Reddy attended the "Arrive Alive" program in Jadcherla, Mahabubnagar district, highlighting that reckless driving is the primary cause of most road accidents. He emphasized the urgent need for increased public awareness regarding road safety and urged citizens to strictly follow traffic regulations. The DGP noted that wearing helmets and seatbelts is mandatory and warned that even minor negligence can prove fatal. (**BYTE-TELUGU)** He explained that the state-wide "Arrive Alive" initiative aims to curb mishaps, asserting that responsible driving is the only way to significantly reduce accidents. Local officials and the public participated in large numbers. STRINGER/MBBN 9

**HARISH:** Former Minister and BRS Deputy Floor Leader Harish Rao strongly condemned BJP MP Tejasvi Surya's alleged remarks on Telangana state. He asserted that these comments, made in Parliament, insulted the self-respect of four crore Telangana people. Consequently, he demanded an unconditional apology for the insensitive comments, stating that such rhetoric undermines the significance of the state's democratic struggle and constitutional existence. DESK 6



**JALMANDALI:** Managing Director Ashok Reddy announced that the Jalmandali customer care number 155313 is facing technical issues. He advised customers to book water tankers through the official website or app instead. A BSNL technical team is currently working to resolve the problem and restore normal services promptly. DESK 4

**HC:** The Telangana High Court has commenced hearings on disqualification petitions filed by BRS MLAs challenging the Speaker's decision regarding nine legislators who defected. The court ordered the Speaker and the concerned MLAs to file counter-affidavits, subsequently adjourning the matter to the 6th of next month for further proceedings. DESK 4

**HEADLINES**

1. PM Modi Emphasizes Women's Leadership while speaking in lok sabha on Nari Shakti Vandana Adhiniyam: Fifty Percent of Population Must Join Decision-Making Process.

2. Reckless Driving Named Primary Cause of Road Mishaps as DGP Shivadhar Reddy attends "Arrive Alive" Initiative programme in Mahabubnagar.

3. Telangana BJP President Ramchander Rao Dismisses Congress Arguments on Delimitation as Baseless.

4. Severe Heat waves Grips Telangana: Meteorological Department Issues Orange Alerts Across Multiple Districts.

**ORDER**

PM NARI SHAKTI – MAHABUBNAGAR – ARIVE ALIVE – PEDDAPALLI – PONNAM – HARISH

**BREAK**

RAMCHANDER RAO – HEATWAVE – HC - MALLANNA - MEDCHAL – PRAJA PALANA – JANGAON – CRICKET CUP – JALMANDALI – OTHER ITEMS IF ANY….